క్లుప్తంగా

నేడు, రేపు విద్యుత్‌కు అంతరాయం

హుస్నాబాద్: హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో 26, 27వ తేదీలల్లో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ రావుల కృష్ణయ్య, ఏడీఈ ఉపేందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచేందుకు మరమ్మతులు చేపడుతున్నామని, దీంతో ఆ రెండు రోజులు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు హుస్నాబాద్ టౌన్, పందిల్ల, ధర్మారం, రామవరం, గౌరవెల్లి, గండిపెల్లి, అక్కన్నపేట, తోటపల్లి, పోతారం, కట్కూర్, మీర్జాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

అండగా ఉంటాం



నివాళులర్పిస్తున్న హరీశ్‌రావు

నంగునూరు(సిద్దిపేట): కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కుటుంబాలను బుధవారం ఆయన పరామర్శించారు. పాలమాకులలో ఎల్లంకి మాధవరెడ్డి, రాంపూర్‌లో మహేశ్, శేఖర్, అంక్షాపూర్‌లో శ్రీనివాస్, తిమ్మాయిపల్లిలో స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట శ్రీకాంత్‌రెడ్డి, సారయ్య, సోమిరెడ్డి, లింగంగౌడ్, రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



ఆర్చ్‌ను ప్రారంభించిన వనిత తదితరులు

దుబ్బాక: దుబ్బాక మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నట్లు చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి వార్డు శివారులో మున్సిపల్ వెల్‌కమ్ ఆర్చ్‌ను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, కమిషనర్ కల్యాణం రమేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

తొగుట(దుబ్బాక): మండలంలోని వెంకట్రావుపేటలో పలు బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి బుధవారం సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. గ్రామానికి చెందిన బెజ్జరమైన పోచవ్వకు రూ.2లక్షల ఎల్ఓసీ, అలాగే జంగపల్లి ఆంజనేయులు, నాంపల్లి శిరీష, పులిగారి సుగుణకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఆయన వెంట స్వామిగౌడ్, మోహన్‌రెడ్డి, రాజేశ్, బాలేశ్, రాంబాబు, పరశురాములు ఉన్నారు.

39వ బూత్ అధ్యక్షుడిగా నరేశ్‌యాదవ్



ఎంపికైన నూతన కార్యవర్గం

దుబ్బాక: దుబ్బాకలో బీజేపీ 39వ బూత్ కమిటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా నక్క నరేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అంకం సాయి, ఉపాధ్యక్షుడిగా వేముల లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా చంద్రంను నియమించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ప్రవీణ్‌కుమార్, రమణారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నేహాల్‌గౌడ్, అంజి, రాజు, వెంకటేశ్, సతీశ్ తదితరులు ఉన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నేతలు



మహేశ్ కుమార్‌గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

దుబ్బాక: పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామిగౌడ్, బాల్తె వెంకటేశం, భీంరావు, సురేందర్‌రెడ్డి, పరశురాములు, రాజిరెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి సన్మానించారు.



గజ్వేల్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి



కొమురవెల్లిలో మహిళలు, చిన్నారుల సందడి

ప్రభువు ప్రేమ స్వరూపుడు

- భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు
- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
- దైవ సందేశాలిచ్చిన ఫాదర్‌లు

జిల్లా వ్యాప్తంగా బుధవారం క్రైస్తవుల క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. యేసు ప్రభువు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పార్థనలు నిర్వహించి గీతాలను ఆలపించారు. ఆయా చర్చిలలో కేక్‌లు కట్‌చేసి ఒకరికి ఒకరు పంచుకొన్నారు. ఆయా చర్చిల ఫాదర్‌లు ప్రభువు సందేశాలను వినిపించారు. కొన్ని చోట్ల పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పలుచోట్ల పలువురు నేతలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.



మద్దూరు(హుస్నాబాద్): క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



మిరుదొడ్డి(దుబ్బాక): ప్రార్థనలో వెంకటయ్య

క్రీస్తు జీవితం ఆదర్శం

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

మిరుదొడ్డి(దుబ్బాక): ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం కావాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలోని చర్చిలో బుధవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రీనివాస్, కిషన్, రాకేశ్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భూంపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సిరిగాధ వికాస్‌ను వెంకటయ్య పరామర్శించారు.



కోహెడ(హుస్నాబాద్): సియోను మందిరంలో ప్రార్థనలు



మిరుదొడ్డి(దుబ్బాక): సందేశాన్ని వినిపిస్తున్న పాస్టర్



గజ్వేల్‌రూరల్: బాలయేసు పుణ్యక్షేత్రంలో యేసుక్రీస్తు జననం..



చిన్నకోడూరు(సిద్దిపేట): రామునిపట్లలో కేక్ కట్‌చేస్తున్న పాస్టర్, చిన్నారులు



హుస్నాబాద్: బస్టాండ్‌లో డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో..



బెజ్జంకి(సిద్దిపేట): వేడుకల్లో పాల్గొన్న రసమయి బాలకిషన్, ఆనంద్ తదితరులు



చేర్యాల(సిద్దిపేట): కేక్ కట్‌చేస్తున్న అందె విజయ్‌కుమార్

చేనేత ఐక్యవేదిక నాయకుల నియామకం



మార్కండేయులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/దుబ్బాక/కోహెడ(హుస్నాబాద్): తెలంగాణ చేనేత ఐక్యవేదిక నాయకుల ఎంపిక బుధవారం నిర్వహించారు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక సిద్దిపేట జిల్లా గౌరవ సలహాదారుడుగా గోనె మార్కండేయులును నియమించినట్టు జిల్లా అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మార్కండేయులు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా దుబ్బాక మండల అధ్యక్షుడిగా గోనె మధుసూదన్, కోహెడ మండలాధ్యక్షుడిగా గోవిందు సురేశ్ ఎంపికయ్యారు.

అంబులెన్స్ వచ్చేసింది..



సాక్షి ఎఫెక్ట్..

అక్కన్నపేట(హుస్నాబాద్): ఎట్టకేలకు అక్కన్నపేటకు 108 అంబులెన్స్ వచ్చేసింది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 'అంబులెన్స్ వచ్చేదెప్పుడు' అనే శీర్షికతో సాక్షి పలుమార్లు కథనాలు ప్రచురించింది. దీనికి అధికారులు స్పందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బుధవారం అంబులెన్స్‌ను కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞలు తెలిపారు.

ఉచిత నేత్రవైద్య పరీక్షలు

పుల్‌కల్(అందోల్): మండలంలోని సింగూరు ఉన్నత పాఠశాల 2003–04 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో శంకర కంటి ఆస్పత్రి వైద్యులు మూడు వందల మందికి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న వారిని హైదరాబాద్‌కు రిఫర్ చేశారు.

అంబేడ్కర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తాం



మిరుదొడ్డి(దుబ్బాక): మాట్లాడుతున్న అభినవ్

- కేఎన్‌పీఎస్ రాష్ట్ర నేత అభినవ్

మిరుదొడ్డి(దుబ్బాక): భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని కేఎన్‌పీఎస్(కులనిర్మూలనా పోరాట సమితి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభినవ్ అన్నారు. బుధవారం మిరుదొడ్డిలో మనుస్మృతి దహన కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, అత్యాచారాలకు బలిచేసే మనుధర్మ శాస్త్రాన్ని తగుల బెట్టాలని అంబేడ్కర్ చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోనడానికి ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, యాదగిరి, దాసు, కిషన్, శ్రీకాంత్, చంద్రం, పోచయ్య, ఎల్లం, కిరణ్, అనూహ్య, అరుణ్ క్రాంతి తేజ్ తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం

గజ్వేల్/కోహెడ(హుస్నాబాద్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 1927 డిసెంబర్ 25న మనుధర్మ శాస్త్రం ప్రతులను దహనం చేసిన సందర్భంగా దళిత, బహుజన సంఘాల నేతలు బుధవారం పలు చోట్ల మనుస్మృతి దహన కార్యక్రమాలు చేపట్టారు.



గజ్వేల్: మనుస్మృతిని దహనం చేస్తున్న నాయకులు

గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి ఆధ్వర్యంలో మనుస్మృతిని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుధర్మ శాస్త్రం ముసుగులో రాజ్యాంగంపై జరుగుతున్న విష్రప్రచారాన్ని తరిమికొట్టాలన్నారు. రవి, రజనీకాంత్, మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే కోహెడలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం మాజీ మండలాధ్యక్షుడు మంద మల్లేశం మాట్లాడారు. రాజు, శంకర్, మనోహర్, శ్రీనివాస్, సదానందం, మల్లేశం, నాగరాజు, చరణ్, కిష్టయ్య, బాలయ్య, మహమ్మద్ ఉస్మాన్‌అలీ, సయ్యద్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

హెలికాప్టర్.. హెలికాప్టర్..

ఆకాశంలోపోయే హెలికాప్టర్ కాని, విమానం కాని చూడడానికి పల్లెల్లోని చిన్నారులు ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీసి చూసేందుకు ఎంతో ఉత్సాహం చూపుతారు. అదే ఊరికే హెలికాప్టర్లు వస్తే వారి ఆనందానికి అవధులు లేకుండా పోతాయి. మెదక్ జిల్లా కౌడిపల్లిలో జరిగిన సమావేశానికి భారత ఉప రాష్ట్రపతి హాజరయ్యారు. దీనికోసం మూడు హెలికాప్టర్లు గ్రామంలో చక్కర్లు కొట్టి ల్యాండ్ కావడంతో చిన్నారులు వాటిని చూసేందుకు తాపత్రయపడ్డారు. ఈ సన్నివేశాన్ని సాక్షి క్లిక్ మనిపించింది

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట






బాలుడి అదృశ్యం



తేజకుమార్

సిద్దిపేటకమాన్: స్నేహితులతో కలిసి ఆడుకుంటానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన ఘటన సిద్దిపేటలో బుధవారం చోటు చేసుకుంది. వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు కథనం ప్రకారం.. అల్లెపు లింగం, పద్మ దంపతులు తమ కుటుంబంతో కలిసి పట్టణంలోని లెక్చరర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు అల్లెపు తేజ కుమార్ ఐదో తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో 23వ తేదీ సాయంత్రం తన స్నేహితులతో ఆడుకుంటానని ఇంట్లో వాళ్లకు చెప్పి బయటకు వెళ్లాడు. రాత్రి సమయమైనా బాలుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బాబు తల్లి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. బాబు ఇంటి నుంచి వెళ్లిన సమయంలో బ్లూ కలర్ షర్ట్ ధరించి ఉన్నాడని, ఎవరైనా గుర్తిస్తే వన్ టౌన్ పోలీసులకు లేదా సీఐ 87126 67311 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

మర్యాదపూర్వక కలయిక



సత్కరిస్తున్న రత్నం

కొమురవెల్లి(సిద్దిపేట): తెలంగాణ సాంస్కృతిక సారథిగా బాధ్యతలు స్వీకరించిన గుమ్మడి వెన్నెలను అయినాపూర్ గ్రామానికి చెందిన కవి, గాయకుడు, సాంస్కృతిక సారథి పిన్నింటి రత్నం బుధవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

సంగారెడ్డిటౌన్: మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్ పేట దుర్గభవాని దేవాలయంలో బక్క బలరాం గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ ఆదివారం వైభవంగా నిర్వహించారు. భజన బృందం పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు, మాలధారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్లవేళలా ప్రజల రక్షణే ధ్యేయం

- నిజాయితీగా విధులు నిర్వహించాలి
- ఏసీపీ మధు



రికార్డులను పరిశీలిస్తున్న ఏసీపీ మధు

సిద్దిపేటఅర్బన్: అధికారులు, సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ఎల్లవేళలా ప్రజల రక్షణకు పాటుపడాలని సిద్దిపేట ఏసీపీ మధు సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం పొన్నాలలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి, నమోదవుతున్న కేసుల వివరాలు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాల నివారణకు ప్రత్యేక నిఘా ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని కోరారు. సాధ్యమైనంత త్వరగా కేసులు పరిష్కరించాలని, వీపీఓలు వారంలో మూడు, నాలుగు సార్లు గ్రామాలను సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐలు తిరుపతి, చంద్రయ్య, హెడ్ కానిస్టేబుళ్లు తిరుపతిరెడ్డి, అశోక్, ఇతర సిబ్బంది ఉన్నారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి



గజ్వేల్‌లో భూమిపూజ చేస్తున్న నాయకులు

- బీజేపీ నాయకులు

గజ్వేల్‌రూరల్/హుస్నాబాద్/దుబ్బాక: బీజేపీ నేతలు భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా బుధవారం వేడుకలు నిర్వహించారు. వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. గజ్వేల్‌లో ఆ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మనోహర్‌యాదవ్, అశోక్‌గౌడ్, గురువారెడ్డి, వెంకటరమణ, రాంరెడ్డి, శ్రీనివాస్, రాములు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడారు. వాజ్‌పేయి ప్రధానమంత్రి సడక్ యోజన నుంచి పోఖ్రాన్ పరీక్షల వరకు ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. తిరుమల, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, శంకర్ బాబు, వేణుగోపాల్ రెడ్డి, వీరాచారి, లక్ష్మణ్ నాయక్, చందు, సంపత్ నాయక్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దుబ్బాకలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్తు తిరుమల్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు కిష్టంగారి సుభాష్‌రెడ్డి నివాళులర్పించారు. రమేశ్, భాస్కర్, ప్రవీణ్, రాజు, యాదవరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

పరిశ్రమపై చర్యలకు వినతి

జిన్నారం (పటాన్‌చెరు): ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని రాళ్లకత్వ గ్రామస్తులు ఆరోపించారు. జిన్నారం మండలం గ్రామ శివారులోని సర్వేనంబర్ 286 అసైన్డ్ భూముల్లో అక్రమంగా కొనసాగుతున్న బ్యాటరీ రీసైక్లింగ్ కెమికల్ ఫ్యాక్టరీ పనులు వెంటనే నిలిపేయాలని పరిశ్రమ వద్ద గ్రామస్తులు బుధవారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ పనులు కొనసాగించడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యర్థాలు చెరువులు, కుంటల నీటిలో చేరి పంటలు దెబ్బతిని, పశువులకు తాగునీరు లేకుండా పోతోందని వాపోయారు. అధికారులు స్పందించి పనులు నిలిపివేయాలని గ్రామస్తులు కోరారు.